# పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి: కలెక్టర్



**రాజంపేట్ ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ)**

పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. రాజంపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన పరిశీలించారు. పదవ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులు చదువుతున్న తీరును ఆరా తీసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వచ్చే వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తర్ణత సాధించాలని, శ్రద్ధ పెట్టి చదవాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, అర్థంకాని విషయాలను అడిగి తెలుసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు . చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలని చెప్పారు. గత సంవత్సరం 92 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఈ సంవత్సరం వంద శాతం సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. మందిఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని సంబంధిత ఉపాధ్యాయులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలని వివరించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా కలెక్టర్ బోర్డుపై స్వయంగా లెక్క రాస్తూ విద్యార్థులచే లెక్కలకు సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు మరింత దీక్షతో చదివితే మంచి స్థానంలో రాణిస్తారని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి పురోగతికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య తెలిపారు. విద్యార్థులకు , పెన్నులను కలెక్టర్ అందించి ఆల్ ద బెస్ట్



## ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Aadhar Housing Finance Ltd

కార్పొరేట్ కార్యాలయం: 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి - 400069, మహరాష్ట్ర.
నిజామాబాద్ శాఖ : ఆవరణల నెం. 201, రెండవ అంతస్తు, ఇం.నెం. 5-6-290 వార్డు నెం. 5, బ్లాక్ నెం.6, హైదరాబాద్ రోడ్డు, సరస్వతి నగర్, నిజామాబాద్- 503001 (తెలంగాణ).

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 (1)తో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద దిగువ సంతకందారు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) ("సదరు రుణగ్రహీత(లు)")కు అధీకృత అధికారి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి వారికి జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీసు(లు) లో పేర్కొనబడిన మొత్తాలను, అవి దిగువ కూడా ఇవ్వబడినవి, తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. పై దానికి సంబంధించి సదరు రుణగ్రహీత(లు) లకు ఇందుమూలముగా మరోసారి తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా వ్రాయబడిన ఏదేని ఇతర దస్తావేజులు / వ్రాతలతో చదవబడే రుణ ఒప్పందం క్రింద దిగువ పేర్కొనబడిన తేది (ల) నుండి చెల్లింపు మరియు/ లేదా పరిష్కారమయ్యే తేదీ(లు) వరకు చెల్లించవలసిన, సదరు డిమాండ్ నోటీసు (లు) లో వివరించిన విధంగా తదుపరి వడ్డీతోపాటు దిగువ పేర్కొనబడిన మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ నుండి 60 రోజులలోపు, ఎహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించగలరు. రుణం యొక్క బాకీ తిరిగి చెల్లించుటకొరకు హామీగా వరుసగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా ఎహెచ్ఎఫ్ఎల్ కు దిగువ ఆస్తులు తనఖా ఉంచబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(ల)/ సహరుణగ్రహీత/ గ్యారంటారు (ల) యొక్క పేరు | డిమాండు నోటీసు తేదీ & మొత్తం | స్థిరాస్తి యొక్క వివరం |
|---|---|---|---|
| 1. | (లోన్ కోడ్: 25400000065 నిజామాబాద్ శాఖ) రవి కిరణ్ నూనావత్ (రుణగ్రహీత) సావిత్రి బాయి నూనావత్ (సహ రుణగ్రహీత) బదావత్ గోవిందు (గ్యారంటారు) | 10-02-2025 ₹ 2,72,536.00 | మాసెపల్లి గ్రామం, మండలం నవీబ్‌పేట, జిల్లా నిజామాబాద్, గ్రామ పంచాయతీ మద్దేపల్లి గ్రామ పరిధి ఎస్ఆర్ఓ నిజామాబాద్ వద్ద ఉన్న జిపి నెం.(2-10) కలిగిన ఖాళీ స్థలంతో ప్రస్తుతమున్న ఆర్‌సిసి పైకప్పుగల ఇల్లు మొత్తం విస్తీర్ణం 405.33చ.గ.లు సరిహద్దులు : తూర్పు : జి.పి.రోడ్డు, పడమర : హనుమాన్ గుడి, ఉత్తరం : మనోజ్‌కుమార్ యొక్క ఇల్లు, దక్షిణం : జి.పి రోడ్డు. |

ఒకవేళ **సదరు రుణగ్రహీతలు** పైన పేర్కొనబడిన విధంగా ఎహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించడంలో విఫలమైతే, వ్యయాలు మరియు పరిణామాలకు సదరు రుణగ్రహీతల పూర్తి రిస్కుతో చట్టం యొక్క సెక్షన్ 13 (4) మరియు వర్తించే రూల్స్ క్రింద పై హామీగల ఆస్తులపై ఎహెచ్ఎఫ్ఎల్ వారు చర్య తీసుకొనగలరు. ఎహెచ్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పద్ధతుల ద్వారా పైన పేర్కొనబడిన ఆస్తులు బదలాయించుటకు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టం యొక్క నిబంధనలు లేదా రూల్స్‌ను ఉల్లంఘించే లేదా ఉల్లంఘించుటకు ప్రయత్నించే ఎవరేని వ్యక్తి చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా జైలు శిక్ష మరియు / లేదా అపరాధ రుసుము విధింపబడుట కొరకు బాధ్యుడవుతాడు.

ప్రదేశం : నిజామాబాద్ — సం/- అధీకృత అధికారి
తేది : 18-02-2025 — ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ప్రమాదవశాత్తు నీటిలో జారి రైతు మృతి

**ముప్కాల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ)**



మండల పరిధిలోని రెంజర్ల గ్రామానికి చెందిన కొమటి శెట్టి చిన్నయ్య(48) కాకతీయ కాలువలో జారి పడి నీటమునిగి చనిపోయినట్లు ఎస్ఐ రజనీకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కాకతీయ కాలువలో ఉన్న తన బోరు ఫుట్బాల్ ల్లో ఇరుక్కున్న నాచు తీయబోయి నీటిప్రవాహానికి ఉపిరాడక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నామోదు చేసుకుని దర్యుప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

### వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 ఫిబ్రవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512358 | నిమ్మల జె.యాదవ్ | తండ్రి జలంధర్ | 4-70/8/కె/13 వెంకటేశ్వరకాలనీ, విజయ్ పబ్లిక్ స్కూల్ దగ్గర, మామిడిపల్లి, ఆర్మూర్, నిజామాబాద్, తెలంగాణ 503224 | 15/07/2024 | 299334.46 |

**వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# ప్రజ్ఞోత్సవంలో భాగంగా విద్యార్థులకు పోటీలు

**నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 17 ఆంధ్రప్రభ**

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సముదాయ (క్లస్టర్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞోత్సవం లో భాగంగా ఉపాధ్యాయులతో పాటు ప్రాథమిక స్థాయి విద్యార్థులను తీసుకొని సమావేశానికి హాజరయ్యారు. విద్యార్థులకు రాయడం చదవడం కథలు చెప్పడం పద్యాలు చెప్పడం వివిధ రకాల పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి అందజేశారు. పాఠశాల సముదాయ ప్రధానో పాధ్యాయులు కె వెంకట్రాంరెడ్డి ఆర్పీ కిష్టయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



**వాహనం అమ్మకం కొరకు**

Mah-MAXPICKUP
TS17U1255-TUP4C94782
MA1RV2TUKP6C36149 - YOM - 2023

**మెసర్స్ కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**
తో హైపోథికేషన్ క్రింద ఉన్న వాటిని "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే కండిషన్ మరియు అన్ని ఛార్జీలు సహా ఆర్‌టిఎ సంబంధిత వాటిని కొనుగోలుదారు చెల్లించవలసి ఉంటుంది పద్ధతిన" విక్రయించడం జరుగును. ఆసక్తిగల పార్టీలు దిగువ చిరునామా వద్ద 3 రోజులలోపు వారి కొటేషన్లు ఇవ్వవచ్చును.

**కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**
జువెల్ పావని టవర్స్, 3వ అంతస్తు, 6-3-1109/1, సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్-500082
సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ వెంకట సంజీవ్ కొప్పుల
మొబైల్ నెం: 98485 84523
ఇ-మెయిల్ : venkata.koppula@kotak.com

## Format C-2

((For political party to publish in website, newspapers, TV)

**Declaration about criminal antecedents of candidates set up by the party**

(As per the judgment dated 25th September, 2018, of Han 'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India &Anr.)

Name of political party : **BHARATIYA JANATHA PARTY.**
Name of Election : **Telangana State Legislative Council**
Name of the State : **TELANGANA**
Name of Constituency: : **MEDAK-NIZAMABAD-ADILABAD-KARIMNAGAR TEACHERS CONSTITUENCY**
Name of the Candidate : **Malka Komaraiah**

I, Malka Komaraiah, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| S.No. | 4. (A)Pending Criminal Cases | |
|---|---|---|
| | Name of Court case No. & Status of the Case (s) | Sections of the Acts concerned & brief description of offence (s) |
| 1 | C.C. No. 49772 of 2010 Pending, I Additional Chief Metropolitan Magistrate Bangaluru | Under Section 420, 447, 465, 468, 471 R/w 120 (B) of IPC. Allegation of cheating, trespassing, forgery. |
| 2 | C.C. No. 17643 of 2017 Pending. XXVI Additional Chief Metropolitan Magistrate Bangaluru | Section 138 of NI Act. Cheque Bouncing by the Company. |
| | 5. (B)Details about cases of conviction for criminal offense | |
| | Description of Offence (s) & Punishment imposed | Maximum Punishment Imposed |
| | NIL | NIL |